# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.28.09.2018.**

## ఫేస్‌బుక్ ద్వారా మహిళను పరిచయం చేసుకుని ఆమె వద్ద నుండి నగదు మరియు నగలు గల బ్యాగ్‌ను దొంగతనానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్

*అతని వద్ద నుండి చోరీ సొత్తు రూ.2 లక్షల విలువైన 15 కాసుల బంగారం మరియు నగదు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాల నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు దొంగతనాల నియంత్రణ చర్యలో భాగంగా గస్తీని ముమ్మరం చేయడం జరిగింది. ముఖ్యంగా అంతర్‌జిల్లా, అంతర్‌రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు మరియు అదుని సాంకేతికపరిజ్ఞానం ద్వారా ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం ద్వారా ఫేస్‌బుక్ ద్వారా అమాయక మహిళలను పరిచయం చేసుకుని నమ్మకంగా వారి దగ్గర నగదు మరియు నగలు కలిగిన బ్యాగ్‌ను దొంగతనికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.28.09.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, వన్‌టౌన్, శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక మహిళకు ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయ్యి అమె దగ్గర నగదు మరియు నగలు కలిగిన బ్యాగ్‌ను దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుండి **సుమారు రూ.2 లక్షల విలువైన 15 కాసుల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.**

విచారణలో..నల్గొండ జిల్లా, పెద్దఊర మండలం, నాగార్జున సాగర్, పైలాన్ కాలనీకి చెందిన (30) సంవత్సరాల వయస్సు గల నిందితుడు పాలిటెక్నిక్ వరకు చదువుకుని ప్రస్తుతం ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తు చెడు వ్యసనాలకు, చావాసాలకు అలవాటు పడి తను ఎలక్ట్రీషిన్ పనిచేయగా వచ్చిన సంపాదన తన వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని. ఈ క్రమంలో తను చదువుకున్న టెక్నికల్ చదువున చెడు మార్గాన్ని ఉపయోగించుట ద్వారా ఆదునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఫేస్‌బుక్‌లో ఒక అమాయక మహిళలతో పరిచయం ఏర్పరచుకుని ఆమెతో ప్రతిరోజు ఫేస్‌బుక్ ద్వారా చాటింగ్ చేస్తూ ఆమెకు మాయమాటలు చెప్పి నమ్మకంగా ఆమె దగ్గరకు వచ్చి నగదును మరియు నగలను తీసుకుని ఉడాయించాడు. ఈ క్రమంలో నిందితుడు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పండిట్ నెహ్రూబస్టాండ్ దార్మేటరీ వద్దకు ఫేస్ బుక్ ద్వారా పరిచయం అయ్యిన మహిళను అక్కడకు రమ్మని అక్కడకు వచ్చిన మహిళను కలసి, ఆ మహిళ బాతురూమ్‌కు వెళ్ళిన సమయంలో ఆ మహిళ దగ్గర ఉన్నటువంటి బ్యాగ్‌తో ఉడాయించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, సిసిఎస్ పోలీసు వారికి అందిన పక్కా సమాచారం మేరకు ది.28.09.18న విజయవాడ, వన్‌టౌన్, శివాలయం వీధిలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పై నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంది **రూ.2 లక్షల విలువైన 15 కాసుల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.**

--xx--